ప్రచురితము 1 926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 95 | హైదరాబాద్ | గురువారం | 12. 4 - 1962 | 4 పేజీలు 7 నయాపైసలు

1962-63 లో కూడా మిడుతలదండు ప్రమాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: 1962-63 లో భారతదేశానికి తీవ్రంగా మిడుతలదండు ప్రమాదం సంభవించవచ్చునని, దానిని తట్టుకునేందుకు సర్వసన్నద్ధంగా ఉండవలసిందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేసింది.

మిడుతలదండు ప్రమాద నివారణ కార్యక్రమాలకుగాను ఒకొక్క విమానాన్ని సమకూర్చుకునే అవకాశాన్ని గూర్చి పరిశీలించవలసిందని కూడా రాష్ట్రప్రభుత్వాలను కోరడమయింది.

త్వరలో కాంగ్రెసు అధ్యక్షపదవినుండి వైదొలగ శ్రీ సంజీవ రెడ్డి అభీష్టం

బెంగుళూరు, ఏప్రిల్ 11: ముఖ్యమంత్రిగా, కాంగ్రెసు అధ్యక్షుడుగా బాధ్యతల్ని నిర్వహించడం చాలా శ్రమతో కష్టంతో కూడిన పని కాబట్టి తాను కాంగ్రెసు అధ్యక్ష పదవి నుండి త్వరలో వైదొలగాలని కోరుకుంటున్నానని శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఈసమస్యను కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై చర్చించి నిర్ణయిస్తుందన్నారు. జనరల్ ఎన్నికల ఫలితాల్ని కూడా కాంగ్రెసు కార్యవర్గం సమీక్షించగలదట

నదీ జలాల వివాదంపై రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం

కేంద్రం యేర్పాటు చేయాలని శ్రీ సంజీవ రెడ్డి సూచన

సంకుచిత భావాలతో ప్రణాళికలందు చేర్చిన ప్రాజెక్టులకు అంతరాయం కల్గించకూడదు

ఏరాష్ట్రం నష్టపడినా జాతీయ నష్టమే కాగలదని ఉద్ఘాటన

బెంగుళూరు, ఏప్రిల్ 11

కృష్ణా-గోదావరీ నదీజలాల వివాద పరిష్కారానికై ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రముల ప్రతినిధుల సమావేశాన్ని కేంద్రం ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ అభిప్రాయపడినారు.

శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ఈవివాదాన్ని మధ్యవర్తుల పరిష్కారానికి ఒప్పజెప్పే ప్రశ్నే లేదన్నారు. "కేంద్రములో మనపెద్దలున్నారు. మనమందరమూ వారిసలహాను పాటించాలి" అని ఆయన అన్నారు.

కేంద్రం ప్రభుత్వం ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయులోగా మైసూర్, ఆంధ్ర, మహారాష్ట్ర, యికర రాష్ట్రాల ప్రణాళికలందు చేర్చబడిన ప్రాజెక్టులకు సంకుచిత భావాలతో అంతరాయం కలుగనీయగూడదని శ్రీ సంజీవరెడ్డి కోరారు. "అన్నిరాష్ట్రాలవారు భారతీయులే. కనుక దేశపురోభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా యెవరూ వ్యవహరించగూడదు. ప్రతియొకరు ప్రాజెక్టుల నిర్మాణానికి తోడ్పడ్డ చేయాలి" అని తెలిపారు.

వివాద గ్రస్త రాష్ట్రాలు 1951 ఒడంబడికకు కట్టుబడి యుండవలెనా? అని ప్రశ్నించగా ఒడంబడిక వుండవలె వుంది. కాని కొన్నిరాష్ట్రాలు ఒడంబడికయేలేదని వాదిస్తున్నాయి. కనుక యిపుడు ఆ విషయాన్ని తేల్చాలి అని అన్నారు.

తాము ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినందున తాము వివాద గ్రస్త రాష్ట్రాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేయుట ఉచితము కాదని, అట్టి సమావేశాన్ని కేంద్రమే యేర్పాటుచేయాలని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం యిదివరకే ప్రారంభమై చురుకుగా పని కొనసాగుచున్నది. వాటిపై కోట్లకొలది ద్రవ్యము వెచ్చింపబడినది. అట్టి ప్రాజెక్టుల నిర్మాణానికి అంతరాయం కలిగించగూడదని ఇతర రాష్ట్రాల ప్రణాళికలందు చేర్చబడిన ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ వ్యతిరేకించదని ఇతరులకు నష్టదాయకంగా యెవరూ నీరుకావాలని కోరగూడదని వీరన్నారు. ప్రాజెక్టుపనుల కంతరాయం కలిగించడం జాతీయ నష్టమే కాగలదన్నారు శ్రీసంజీవరెడ్డి.

...—...

డా॥ శ్రీమాలి కారుకు ప్రమాదం

ఎవరుగాయపడలేదనిరర్తమానం

హరిద్వార్, ఏప్రిల్ 11

కేంద్ర విద్యామంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి, ఆయన కుటుంబం ప్రయాణిస్తున్న కారు గతరాత్రి 9 గంటలకు పుర్కాజీ మరియు ముజఫర్‌నగర్‌ల మధ్య ప్రమాదానికి గురి అయింది కాని యెవరూ గాయపడలేదు.

జ్వాలాపూర్ మహా విద్యాలయ స్నాతకోపన్యాస మిచ్చుటకు డా॥ శ్రీమాలి ఢిల్లీనుండి హరిద్వార్ వస్తుండగా పుర్కాజీ సమీపాన రోడ్డుపై ఒకభారీలారీ నిలుపబడి యుండుటలారీనుండి తప్పించు ప్రయత్నములో కారు రెండు పెద్ద రాళ్ళకు ఢీకొన్నదట వెంటనే బ్రేకులు వేయుట వలన పోల్తాపడలేదని ఆ తరువాత మంత్రి ప్రయాణాన్ని కొనసాగించారని తెలిసింది

కొన్ని వారాల క్రిందట దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహాదర్ శాస్త్రి కూడ యిచ్చటే కారు ప్రమాదానికి గురిఅయిఉండిరి.

ప్రమాదం ముందే యోచింపబడిందని, లారీని రోడ్డుపై నిలుపుట కారును బోల్తా కొట్టించుటకేనని, ఈ విషయములో ప్రభుత్వం సంపూర్ణవిచారణ జరుపాలని శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి ఎం.పి. కోరారు.

డిగాలీ మంత్రివర్గ పునర్నిర్మాణం

శనివారం అధికార రీత్యా ప్రకటిస్తారట

ప్యారిస్, ఏప్రిల్ 11

ఫ్రాన్స్ ప్రెసిడెంట్ డిగాలీ యీవారాంతమున తన మంత్రివర్గాన్ని పునర్నిర్మిస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. కాని యీ సంవత్సరం జనరల్ యెన్నికలు వుండవట.

నూతన ప్రధానిగా ఎం. మిషెల్ డెబ్రే స్థానంలో ఎం. జార్జెస్ పాంపిడే నియామకం జరుగుతుందట. మిగిలిన అగ్రనాయకుల్లో మార్పేమీ యుండదని తెలిసింది.

శనివారం నాడు ప్రధాని రాజీనామా యిచ్చిన తర్వాత నూతన మంత్రివర్గాన్ని అధికారరీత్యా ప్రకటిస్తారు.

బెంగుళూరు నుండి సంజీవరెడ్డి తిరిగిరాక

నేడే న్యూఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 11

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. సంజీవరెడ్డి బెంగుళూరునుండి నేడు ఇచటికి తిరిగి వచ్చారు. మయిసూరు మంత్రివర్గ విస్తరణలో తోడ్పడేందుకయి రెడ్డిగారు బెంగుళూరు వెళ్ళియుండిరి.

బెంగుళూరు నుండి రాగానే పలేఖరులు ఆయనను కలుసుకొని మంత్రివర్గ విస్తరణ విషయంలో కొన్ని ప్రశ్నలువేయగా సమాధానమిచ్చుటకు నిరాకరించారు. తాను చెప్పవలసినదంతా బెంగుళూరులోనే చెప్పానని కొత్తవిషయాలేవీ లేవని ఆయన అన్నారు.

రేపు న్యూఢిల్లీకి బయలుదేరి వెళుతారు.

—...

జమైకా యెన్నికల్లో అలెగ్జాండర్ బుస్టా విజయం

జమైకా, ఏప్రిల్ 11

పశ్చిమ ఇండీస్ రాజకీయ ప్రముఖ నాయకుడు సర్ అలెగ్జాండర్ బుస్టా మాంటేగ జమైకా జనరల్ యెన్నికలలో తిరిగి అధికారములోకి వచ్చాడు. యెన్నికల అనంతరం గతరాత్రి కమ్యూనిజాన్ని వ్యతిరేకించుటకు దీక్షవహించాడు

ఆగస్టు 6న జమైకా స్వాతంత్ర్యాన్ని పొందుటకు తాను ప్రయత్నంచేసి, విదేశీ దురాక్రమణ నుండి రక్షణపొందుటకు అమెరికాతో రక్షణ ఒడంబడిక కుదుర్చుకుంటానని ఆయన తెలిపారు స్వతంత్ర జమైకా తటస్థంగా యుండుటందా అని అడుగగా మేము ప్రజాస్వామ్యాన్ని కోరుతామని మాత్రమన్నారు

బుస్టా జె.ఎల్. పి. పార్టీ 26 స్థానాలను పొందింది. ఆయన నాయకత్వపార్టీ నార్మన్ మ్యానలీ పీపుల్స్ నేషనల్ పార్టీకి 19 స్థానాలు లభించాయి.



ఉయ్యూరు, ఆకునూరు ప్రజలు ఈనెల 9 వ తేదీన ఉయ్యూరులో తమ గౌరవార్థం యేర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

కేంద్రమంత్రిమండలి ఈనెల 10 వ తేదీన పదవీ స్వీకారం చేసింది. ప్రధాని నెహ్రూగారే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రమాణస్వీకారాన్ని చేయిస్తుండటం ఈ చిత్రంలో చూడనగును.

కేరళలో శబరగిరి జలవిద్యుత్పథకం

మొత్తంఖర్చు 25కోట్లు ఋణంగా ఇవ్వడానికి అమెరికా పూనిక

త్రివేండ్రం, ఏప్రిల్ 11

శబరగిరి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుగాను 25 కోట్ల మేరకు ఋణాలు అందజేయడానికి అమెరికా ప్రభుత్వం పూనుకున్నట్లు రాయబారిజాన్ కెనెత్ గాల్‌బ్రేత్ నేడిక్కడ ప్రకటించాడు. ఈ శబరగిరి జలవిద్యుత్ పథకానికై 25కోట్లు ఖర్చు అంచనా వేయబడింది ఈ పథకం క్రింద 30 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఈ ప్రాజెక్టువల్ల కేరళలో విద్యుదుత్పాదన రెట్టింపు కాగలదు. పశ్చిమ కనుమలనుండి అరేబియా సముద్రములోకి ప్రవహించే పంబ, కక్కి అను నదులు 2500 అడుగుల ఎత్తునుండి క్రిందకు పడుతున్న జలపాత ప్రదేశములో ఈజలవిద్యుత్పథకము నిర్మాణమవుతుంది. ఈ విద్యుదుత్పాదనవల్ల కేరళ పారిశ్రామికీకరణకు తగు అవకాశము లభిస్తుంది కూడ.

పూర్తిగా అమెరికా సహాయ సహకారాలతో నిర్మింపబడుతున్న జలవిద్యుత్పథకాల్లో ఈశబరగిరి ప్రాజెక్టు 9వది. ఇంతకు పూర్వమునుండి చంద్రపురా, దుర్గాపూర్, బరేండ్, శాన్‌పూర్, తల్చేర్, అమ్‌లాయి, బారాపని, కాంబే ప్రాజెక్టులకు అమెరికా సహాయము లభిస్తున్నది. ఈ 9 విద్యుత్పథకాలవల్ల భారతదేశములో 1.8 మిలియన్ కిలోవాట్ల విద్యుదుత్పాదన అధికము కాగలదు.

మైసూరు రాష్ట్రములో 2మిలియన్ కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల శరావతి ప్రాజెక్టుకుకూడా అమెరికా కొంత ఖర్చు మేరకు సహాయం చేస్తున్నది.

—

విద్యుచ్ఛక్తి వినియోగం

మాజీమేయర్ శ్రీ దుసాజ్ సూచనలు

హైదరాబాద్, ఏప్రిల్ 11

తెలంగాణ ప్రాంతంలో ఉత్పత్తి యగుచున్న విద్యుచ్ఛక్తి నుండి పరిశ్రమల అవసరాలను పూర్తిగా తీర్చాలని హైద్రాబాద్ మాజీ మేయర్ శ్రీ నేదప్రకాశ్ దుసాజ్ లఘుపరిశ్రమల మంత్రి డా॥ఎం.ఎస్. లక్ష్మీనరసయ్యకు సూచించారు. ఆ తర్వాత మిగులు విద్యుచ్ఛక్తిని పారిశ్రామికేతర వినియోగదార్లకు కొన్ని నిబంధనలతో తగురీతి కేటాయించవచ్చున్నారు.

విద్యుచ్ఛక్తిలో 30 శాతం కోత ప్రతియొకరి వర్తింపజేయుట వల్ల కలిగిన యిబ్బందులు తన సూచనను ఆమోదించిన తొలగిపోగలవని శ్రీ దుసాజ్ మంత్రికి వ్రాసిన లేఖలో తెలిపారు.

ఇండ్లలో 25 వాట్స్ బల్బుల కన్న అధికశక్తి బల్బులను వాడకూడదని, నియోన్ సైన్, యితర విద్యుచ్ఛక్తి యుత ప్రకటనలను ఆపాలని, 6 గంటలకు లేక 6-30 గంటలకు ప్రారంభించు నిబంధనను సమర్థించుచున్నారని శ్రీ దుసాజ్ తెలిపారు.

పౌరనాయకులతో కూడిన ప్రభుత్వం

సిరియాలో నేడోగోపో ఏర్పాటు

కానున్న వైనం

డమాస్కస్, ఏప్రిల్ 11

రెండు రోజుల్లో సిరియాలో పౌరనాయకులతో కూడిన ప్రభుత్వము ఏర్పాటు చేయబడుతుందని సిరియా సైనికాధ్యక్షులు ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సైన్యం బారెక్‌లకు తిరిగి వెళుతుందని ఆయన అన్నారు. మార్చి 28 న సిరియాప్రభుత్వాన్ని సైన్యం వశపరచుకున్నవిషయం పాఠకులకు విదితమే.

డా॥ చలపతిరావును గెల్పించండి

విజయవాడ దక్షిణ నియోజకవర్గం వోటర్లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 9

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. రైల్వేస్టేషన్‌లో మంత్రులు శ్రీ వై. శివరామప్రసాదు, ఎం ఆర్. అప్పారావు, బి వి. గురుమూర్తి ఇతర కాంగ్రెసు ప్రముఖులు స్వాగతం చెప్పారు.

తర్వాత ఆయన దక్షిణ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, ఇతర మంత్రులు వెంటరాగా వివిధ ప్రచార కార్యాలయాలను పరిశీలించారు.

సాయంత్రము మూడు బహిరంగ సభలలో ప్రసంగించారు. ఆయన కాంగ్రెసు సంస్థ ప్రజాస్వామ్యంలో నమ్మకం గలదని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారిని గెలిపించినట్లే శ్రీ చలపతిరావుగారిని కూడా గెలించవలసినదిగా ఆయన వోటర్లకు విజ్ఞప్తిచేశారు. (మా. చి)

ఘనమైన సేవ చేసిన 18 గురు రైల్వేఉద్యోగులకు అవార్డులు

ప్రత్యేకోత్సవంలో రైల్వేమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ బహూకృతి

బొంబాయి, ఏప్రిల్ 11

ఘనమైన సేవచేసినందుకు 18 మంది రైల్వే ఉద్యోగులకు కేంద్ర రైల్వేమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు ప్రత్యేకోత్సవంలో అవార్డులను బహూకరించారు.

ఈ ప్రత్యేక ఉత్సవం రైల్వేవారోత్సవాలలో ఒకభాగంగా నేడుసాయంత్రము యిచట ఏర్పాటుచేయబడింది.

రైల్వే మంత్రిత్వమును చేపట్టిన తర్వాత సర్దార్ స్వర్ణసింగ్ బహిరంగ ఉత్సవంలోపాల్గొనుట యిదేప్రథమం.

ఈ అవార్డులు లభించిన వారిలో గత సంవత్సరం అక్టోబరు 20 వ తేదీన ఘాట్సిలావద్ద ప్రమాదానికి గురైన హౌరా-రాంచి ఎక్స్‌ప్రెస్ రైల్వేరు శ్రీఅల్లిక వెంకట్రావుకూడాఉన్నారు. శ్రీ వెంకట్రావు రైలు ప్రమాదానికి గురి అవుతున్న సమయంలో పైర్‌మెన్, అగ్వాలాలను ఇంజను నుంచి దూకుమని చెప్పి తనుమాత్రం ధైర్యముగా స్వస్థానంలో నిలిచి బ్రేకులు వేసి ప్రమాదంయొక్క తీవ్రతను తగ్గించే ప్రయత్నంలో ప్రాణాన్ని త్యాగంచేశారు. తుక్కుతుక్కులై పడిపోయిన ఇంజను నుంచి శ్రీ వెంకట్రావు కళేబరం బయటకు తీస్తున్నప్పుడు ఆయన చేతులు బ్రేకు లీవర్ నుంచి పట్టు విడవకపోవడం గమనించారు. శ్రీమతి వెంకటరావు బహుమతిని స్వీకరించింది.

గత డిసెంబర్‌లో గోవాస్వాతంత్ర్యపందర్భంగా సైనికులను చేరవేయుటలో మిక్కిలి కృషిచేసినందుకు 8 అవార్డులు యీయబడినవి. శ్రీయుతులు నాగాయణ గోహోల్ హోమన్ సెక్రటరీ రైల్వేశాఖ, [illegible] లర్), సాధూరాం (ఉత్తర రైల్వే యార్డుమాస్టర్), బాజీజాజాజీ (దక్షిణ రైల్వే పంటింగ్ జమూర్) యీఅవార్డులను పొందారు.

తూర్పు రైల్వే అడ్వర్‌టైజింగ్ అసిస్టెంట్ శ్రీ ప్రదీప్‌కుమార్ బెనర్జీకి మరో అవార్డునిచ్చారు.సంతోష్ ట్రాఫీ ఛాంపియన్ షిప్ ఫుట్‌బాల్ పోటీలో రైల్వేజట్టుకు యీయన విజయము చేకూర్చారు.

శ్రీయుతులు తిరినావల్లి పద్మనాభన్ విళ్ళుయివాసు దేవన్, శివరాం యల్లప్ప శంఖూశరణ్ ఉపాధ్యాయ, కోదండ రామజయరామన్, సూరజ్ ఖాన్, ఆల్ ఫ్రెడ్ ఈనేజ్ రాడ్ మోర్గన్, బంకిమ్ చంద్రసర్కార్, హరిధన్ మిత్ర, శ్రీనివాసులు నాయుడు, అబ్దుల్ రజాక్, నారాయణ్ ఛారీలాల్, శ్రీమతి సారమ్మ మత్తాయ్ అనువారలకు కూడా అవార్డు లీయబడినవి.

1956లో అవార్డుల పథకం ప్రారంభించబడింది. అప్పటినుండి ఇంతవరకు 90 మంది రైల్వే ఉద్యోగులు అవార్డులను పొందారు

.....

ఈదబోయిన ముగ్గురుపిల్లల మృతి

బొంబాయి, ఏప్రిల్ 11

దాదర్ బీచికి యీదుటకు వెళ్ళినిన్న ముగ్గురు చిన్నపిల్లలు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ ముగ్గురుపిల్లలు నీటిలోకి దిగగానే ఒకతాడు కుదవచ్చి సముద్రంలోకి నీరు కొట్టివేళ్ళిందని, మూడుగంటల తర్వాత శవాలు తీరానికి వచ్చి పడినవని పోలీసు వర్గాల ద్వారా తెలిసింది.

ఏప్రిల్ 14 న ఆంధ్ర యింజనీర్ల ఊటీ ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 11

రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలసలహాదారు శ్రీ వెంకట కృష్ణయ్యర్, తదితరులతో కూడిన యింజనీర్ల బృందం ఊటకమండులో గుల్జారీలాల్ కమిషన్ ముందు జరుగనున్న నదీజలాల తుది చర్చల్లో పాల్గొనుటకు ఏప్రిల్ 11 న వెళుతుంది.

ఆంధ్రప్రదేశ్ మరియు మిగతా రాష్ట్రాలను ఊటకమండు చర్చలకు రావాల్సిందిగా కమిషన్ ఆహ్వానించింది.

కేంద్ర మంత్రివర్గంలో చేరుటకు శ్రీ షా నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రిగా నూతన మంత్రివర్గంలో చేరుటకు నిరాకరించిన శ్రీ మనూభాయి షా తమ నిర్ణయాన్ని మార్చుకొని మంత్రిత్వాన్ని స్వీకరించుటకు నేడు అంగీకరించారు.

ఈ రోజు సాయంత్రం శ్రీ షా ప్రధాని శ్రీ నెహ్రూతోకలిసి చర్చించినమీదట పై నిర్ణయానికి వచ్చారు. నెహ్రూను కలియుటకుముందు శ్రీ షా శ్రీ మొరార్జీ దేశాయితో కలిసి చర్చించారు. అంతకు క్రితం శ్రీ మొరార్జీ యిదేవిషయమై నెహ్రూతో చర్చించారు.

శ్రీ షా తన నిర్ణయాన్ని ప్రధానికి తెలిపారని, ప్రధాని అందుకు సమ్మతించారని త్వరలో నియమింపబడనున్న నవీన మంత్రులతోపాటు శ్రీ షాను స్టేట్ మంత్రిగా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు జారీచేస్తారని రాజకీయ వర్గాలద్వారా తెలిసింది.

.....

గవర్నర్ వేసవి మకాం

హైదరాబాదు, ఏప్రిల్ 11

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన సచార్ భార్యా సమేతముగా ఏప్రిల్ 19 న విమానములో విశాఖపట్నం వెళ్ళుతారు. ఏప్రిల్ 20 నుండి 25 వరకు గవర్నర్ బృందము వాల్తేరు వేసవి బసలో మకాం చేస్తారు. ఏప్రిల్ 23న విమానములో గవర్నర్ విజయనాడ వస్తారు ఆమరునాడు రైలులో తిరిగి వాల్తేరు వెళ్తారు. మళ్ళీ 8 దినాలుండి 30 న గవర్నర్ బృందం కారులో అరకులోయకు వెళ్తారు. మే 1 న అనంతగిరి కాఫీహోటలప్రాజెక్టును చూసి మే 8 న ఆయన మాన్‌ఖండ్ వెళ్ళుతారు తిరిగి గవర్నర్ బృంద విమానంలో మే 7 న హైదరాబాద్ చేరుకుంటారు.

—.....

ఆదిలాబాదులో కాటుక పరిస్థితి

బకాయల వసూళ్లకు స్వస్తిచెప్పి సహాయకార్యలకు పూనాలని అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 11

శ్రీ కె. రాజారెడ్డి ఎం.ఎల్.ఏ. చిన్నూరు పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రామన్న నేడు రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డిని కలిసి చిన్నూర్, లక్సెట్టిపేట, ఆసిఫాబాద్, నిర్మూర్ (ఆదిలాబాదు జిల్లా) తాలూకాలలో గత 5 సంవత్సరాలనుండి బాకీపడిన భూమి రెవిన్యూపన్ ఛార్జీకి స్వస్తిచెప్పాలని కోరారు.

1960-61 లో ఆదిలాబాదు జిల్లా కరువు ప్రాంతంగా ప్రకటింపబడింది ఈ సంవత్సరం (1961-62) కూడా భారీ వర్షాలవల్ల తీవ్రకాటక పరిస్థితి యేర్పడింది. ఇట్టిపరిస్థితిలో 5 యేండ్ల బకాయాల వసూళ్లకుపూను కొనుట రైతులకు గొడ్డలిపెట్టుగా యుండని బకాయిల వసూళ్లకు స్వస్తిచెప్పినహాయిగా చర్యలకు పూనుకోవాల్సిన అవసరముందని, తక్కావీలవుల నేకరణను యింకో సంవత్సరంపాటు వాయిదా వేయాలని వారు అభ్యర్థించారు.

—...

అండమాన్, నికోబార్ ల నుండి లోకసభా సభ్యుడు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అండమాన్, నికోబార్ లను దీవులకుగాను లోకసభలో కేటాయించిన స్థానంలో రాష్ట్రపతి శ్రీ నిరంజన్ లాల్‌ను లోకసభా సభ్యునిగా నామినేటు చేశారు. ఈనామినేషన్ ప్రజాప్రాతినిధ్య చట్టం (1950) లోని 4 వ సెక్షను క్రింద జరిగింది.

1956 సంవత్సరపు ప్రజాప్రాతినిధ్య చట్టం(1956 లో 43 వ చట్టము) 4 వ సెక్షను క్రింద రాష్ట్రపతికి పార్టులైబిల్ ప్రాంతాలు మొదలైన వాటికి లోకసభలో కేటాయించిన కొన్ని స్థానాలకు వ్యక్తులను నామినేట్ చేసే అధికారం ఉన్నది

కెనెడీ - మాక్మిలన్‌ల విజ్ఞప్తి ప్రచారానికి పనికి వచ్చేది మాత్రమే

టాస్ వార్తా సంస్థ వ్యాఖ్యానం

మాస్కో, ఏప్రిల్ 11

అణ్వస్త్ర ప్రయోగాల నిలిపివేతకు ఒప్పందంనిమిత్తం సమ్మతిపూర్వకంగా వ్యవహరించాల్సిందని కృశ్చేవ్ కు అమెరికా అధ్యక్షుడు కెనెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌లు కావించిన సంయుక్త విజ్ఞప్తి కేవలం ప్రచారానికి ఉద్దేశించబడ్డ అనుకు సమస్యను ప్రక్కదార్లకుపట్టించేదిగాఉందని టాస్ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది

తనకు పద్ధతికి రప్పాయ ఒప్పుకోకపోతే అణ్వస్త్ర ప్రయోగాల్ని యీ నెలలో తాము కూడా తిరిగి ప్రారంభిస్తామని కెనెడీ, మాక్మిలన్‌లు బెదిరించారని అమెరికా తన ప్రయోగాల ప్రయత్నాలు పూర్తి చేసుకుంటున్న సమయములోనే యీ విజ్ఞప్తి ప్రకటనవంటి బెదిరింపు అందజేయబడిందని కాగా యిదికేవలం ప్రచారోద్దేశంతో కూడినదేనని తేలుతున్నదని టాస్ పేర్కొన్నది.

—

దాగ్‌హామర్ షెల్డు విమానప్రమాదం

మిలాన్, ఏప్రిల్ 11

దాగ్‌హామర్ షెల్డు విమానంపై ఒక కటాంగా విమానంనుండి రాకెట్‌ను ప్రయోగించి కూల్చారని ఐక్యరాజ్యసమితికి అందజేయబడిన ఒక రహస్యవివేదికవల్ల ధ్రువపడిందని "ఇల్ గియోర్నో" అను వార్తాపత్రిక వెల్లడించింది.

కటాంగా ప్రెసిడెంట్ మోంబేను కలియుటకు వెళుతూ గత సెప్టెంబర్‌లో దాగ్‌హామర్ షెల్డు విమానప్రమాదంలో మరణించారు.

మాక్మిలన్ - కెనడీ సమాలోచనలు

ఏప్రిల్ 28 న

లండన్, ఏప్రిల్ 11

అమెరికాలో పర్యటన సందర్భంలో అమెరికా అధ్యక్షుడు శ్రీజాన్ కెన్నడీతో ఏప్రిల్ 28 వ తేదీన బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ సమాలోచనలుజరుపుతారు అటుతరువాత ఒట్టావాకు వెళ్ళి కెనడా ప్రధానమంత్రితోనూ ఇతర మంత్రులతోనూ సమాలోచనలు జరుపుతారు. మంత్రివర్గ కార్యదర్శి సర్ నార్మన్ బ్రూక్ తదితరులతోకలిసి ఏప్రిల్ 25వ తేదీన లండన్ నుంచి బయలుదేరుతారు. న్యూయార్కులో ఏప్రిల్ 26వ తేదీ సాయంకాలం అమెరికా వార్తా పత్రికల ప్రచురణకర్తల వార్షిక విందులో ప్రసంగిస్తారు. బ్రిటిష్ ప్రధాని న్యూయార్కులో ఉండగా ఐక్యరాజ్య సమితి సచివాలయానికి వెళ్ళి సమితి శాశ్వతాధిక ప్రధాన కార్యదర్శితో సమాలోచనలు జరుపుతారు. ఏప్రిల్ 27 వతేదీన వాషింగ్టనుకు వెళ్ళుతారు.

భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్య చర్చ

అమెరికావంటి దేశాలకు సందిగ్ధ పరిస్థితి

న్యూయార్క్, ఏప్రిల్ 11

ప్రస్తుత పరిస్థితులలో భద్రతా మండలి కాశ్మీర్ సమస్యను చేపట్టినచో భారత, పాకిస్తాన్ దేశాలతో స్నేహముగా నున్న అమెరికావంటి దేశాలు విషమపరిస్థితిలో చిక్కుకుంటాయని యిచట కొందరు పరిశీలకులు భావిస్తున్నారు.

అంతేగాకుండా ఏప్రిల్ 27 న ప్రారంభమగు కాశ్మీర్ చర్చలో రెండు దేశాలు పాతపాటనే పాడుతే నిష్ప్రయోజనకరమైన ప్రచారమే జరగలదని వాపోతున్నా .

రెండుదేశాల అగ్రనాయకులమధ్య చర్చలద్వారా పరిష్కరించుకొనుటకు బదులు భద్రతామండలికి సమస్యను నివేదించుట పాక్ లో ఆంతరంగిక కలతలున్నందునేనని యీ పరిశీలకుల అభిప్రాయము.

.....

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని గొంతెమ్మ కోరిక

తన ప్రభుత్వమే సార్వభౌమ ప్రభుత్వంగా గుర్తింపబడాలట

కరాచి, ఏప్రిల్ 11

కాశ్మీర్‌లో ఇండియా ఆక్రమిత ప్రాంతము మీద ఇండియా అధికారాన్ని పరిగడించకుండా చైనా కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని బలపరచినట్లేనని ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు కె. హెచ్. ఖుర్షీద్ నిన్న పెషావర్‌లో విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

చైనా ఇదే విధానాన్ని అమలు జరుపుతూ కాశ్మీర్ వ్యవహారములో పూర్తిమద్దతు నివ్వగలదని ఆతడాశించాడు.

ఆజాద్ కాశ్మీరు ప్రభుత్వము పాకిస్తాన్ చే చట్టసమ్మతమైన ప్రభుత్వంగా గుర్తించబడిందని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందని. అంతేకాక ఇండియా కూడా పరిగణించిందని కాని ఆజాద్ కాశ్మీరు ప్రభుత్వమే మొత్తం జమ్మూ-కాశ్మీర్‌కు సర్వసత్తాక సార్వభౌమ ప్రభుత్వమని గుర్తింపబడాలని తాను కోరుతున్నానని ఖుర్షీద్ అన్నారు.

ముగ్గురు దోపిడి దొంగల మృతి

గ్వాలియర్, ఏప్రిల్ 11

భిండ్ జిల్లా పూఫా గ్రామములో మొన్న రాత్రి ఒక దోపిడి దొంగల ముఠాకు, పోలీసులకు ఘర్షణ చెలరేగగా గిర్దవాలియా అను ముఠా నాయకునికి చెందిన ముగ్గురు అనుచరులు చనిపోయారు. ఈ ముఠా అపహరించుకు పోయిన దంపతులు రక్షించబడ్డారు. వీరిలో అపహరించబడిన మరో ఇద్దరు పిల్లల్లో ఒకడు చనిపోయాడు, మరొకడు గాయపడి రక్షింపబడ్డాడు.

మీ వయస్సు

37 సంవత్సరములకు వచ్చినదా?

మీరు ఎప్పటివలె దగ్గరి నుండి చిన్న అక్షరములను చదువజాలరా? మీరు రాత్రిళ్ళు చదువు సందర్భమున రెండు మూడు నెలల్లో కొరకు పంక్తులు అగుపడకుండ కాగలవా లేక పడించునపుడు తల నొప్పి లేక తలభారము అనిపించునా? పనిచేయుటలో శ్రమ అనిపించునా? సూదిలో దారము ఎక్కించ జాలుదురా? బియ్యము ఇతర ధాన్యములలోని రాళ్ళను ఏరుటలో కష్టమనిపించునా?

ఒక వేళ ఇట్లయిన

ఇదే తగు సమయము. మీరు మీకండ్ల పరీక్షచేయించుకొని మీకను వగు కంటిజోడుచేయించుకొనుడు. మీ కంటి అద్దములు ఎన్నిక చేయుటలో అనుభవముగల కంటి పరీక్షా నిపుణుడు కావలెను. కావున నేడే రాష్ట్రపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా కుశలురు.

డాక్టర్ లుఖ్మాన్

గారితో ఈ క్రింది అడ్రసుపై సంప్రదించండి

(మేనేజర్ షోరూం మరియు శాఖలు)

"జనతా ఆప్టీషియన్"

నిజాంషాహీరోడ్, హైదరాబాద్.

ఫోన్: 6141

స్త్రీలకు పర్దా ఏర్పాటుకలదు

శుభకృత్ సం॥ చైత్ర శు॥ అష్టమి
ప 2-5 వున్నదు ఉ 11-32
రా వ 8-31 మొ॥ 10-7 వరకు
(శాలివాహన శకము: 22-1-1884)
12-4-1962 గురువారము

"పొరిఁబొరి భూతముల
గుణోత్కర మవిశేషా
న్వితముగఁ గనుఁ
గొను సంవిత్పర
దుఃఖంబు సుఖము చే
పిరియుఁ దరణి చేతఁ
దమము విరిసినభంగిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

12 ఏప్రిల్ 1962

గురు వారము

నేపాల్ రాజు రాక

కొద్ది రోజులలో నేపాల్ రాజు శ్రీ మహేంద్ర భారత దేశానికి ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఆహ్వానమును పురస్కరించుకొని రానున్నారు. శ్రీ మహేంద్ర కోరిక మీదనే ప్రధాని శ్రీజవహర్లాల్ ఆయనను భారత దేశానికి ఆహ్వానించి యున్నారు. ఒక సంవత్సరము నుండి మన రెండు దేశాలకు చికాకును కలిగించుచున్న అనేక విషయాలను ఢిల్లీలో వివరముగా చర్చించుటకు యీ రాక మంచి అవకాశమును కలిగించగలదు. గడచిన కొద్దిరోజులలో భారత-నేపాల్ దేశాల మధ్య సంబంధాలు చాలావరకు బెడసి పోయినవి. రెండు దేశాల స్నేహసంబంధాలకు విఘాతము కలిగినది. ఇందుకు కారణమైన సంఘటనలను జాగ్రత్తగా పరిశీలించినచో నేపాల్ రాజు చుట్టు చేరిన అనామకులైన సలహాదారుల బాధ్యతా రహిత ప్రకటనలే ఉభయ దేశాల మైత్రికి భంగము కలిగించినవని తెలియగలదు.

నేపాల్‌లో చెలరేగిన తిరుగుబాటు చర్యలు, కల్లోల పరిస్థితులు యింతవరకును అణగిపోలేదు. రెండు రోజుల క్రిందటి పత్రికలలో గూడ తిరుగుబాటుదారుల విజృంభణను గురించిన వార్తలు ప్రకటితమైనవి. కొన్ని పట్టణాలు, స్థావరాలు తిరుగుబాటుదారుల వశమయినట్లు కొద్దిరోజుల క్రిందటి సమాచారము వలన తెలిసినది. ఒకదశలో శ్రీమహేంద్రను హత్య గావించుటకుగూడ ప్రయత్నము జరిగియుండెను. ఇది యెంతటి అవాంఛనీయమైన సంఘటనయైనప్పటికిని యీ సంఘటనకు స్ఫోరకమైన పరిస్థితులేమిటో మనము ఆలోచించవలసియుండును. ఇట్టి అరాజక పరిస్థితి యింకను కొనసాగుచున్నది. నేపాల్ రాజు తన మనసుకు నచ్చిన కొందరిని మంత్రి వర్గముగా యేర్పరచి యెంతటి నిరంకుశ పాలనను అమలు చేసినప్పటికిని ప్రజలలో ఉవ్వెత్తున లేచిన అసంతృప్తి అణగారిపోవుచున్న సూచనలు కనుపించుట లేదు. ఇది వాస్తవిక పరిస్థితి. దీనిని నేపాల్ రాజు కాని ఆయన సలహాదారులు గాని గుర్తించినట్లులేదు. అంతర్గతముగ తమ దేశములో తలయెత్తిన సమస్యలకు, తిరుగుబాటు చర్యలకు వెనుక బయటివారెవరో ప్రచ్ఛన్నముగా పనిచేయుచున్నారని ఆరోపించుట కేవలము తమను తాము వంచించుకొనుట మాత్రమే కాగలదు. లేక తమ తప్పిదాలను, అసమర్థతను, లోపభూయిష్టమైన రాజరికపు నిరంకుశ పాలనపై ప్రజలకుగల అసంతృప్తిని కప్పిపుచ్చుటకు బయట వారిపై నిందారోపణ చేయుటయేనని విజ్ఞులైన వారందరు గ్రహించగలరు.

భారత దేశమునకు నేపాల్ అంతర్గత వ్యవహారాలలో తల దూర్చవలసిన అవసరము యెంత మాత్రమును లేదు. నేపాల్ మన పొరుగు దేశము గనుక ఆదేశములో సుస్థిరమైన పాలనను మనము గోరుచున్నాము. రాజరిక వ్యవస్థ పునరుద్ధరణ వలన సుస్థిరపాలన యేర్పడదు. ఈసత్యము గడచిన కొద్దిరోజుల నేపాల్ పరిస్థితుల వలన స్పష్టమగుచున్నది. ప్రజలచే యెన్నుకొనబడిన ప్రజాప్రతినిధులను జైళ్ళలో నిర్బంధించి, ప్రజాస్వామిక వ్యవస్థను రద్దుచేసిన మరు క్షణమునుండి నేపాల్‌లో పరిస్థితులు విషమించినవి. మన ప్రధాని శ్రీ జవహర్లాల్ మొదటినుండియు అభిప్రాయపడుచున్నట్లు నేపాల్ రాజకీయ సుస్థిరతకు ప్రజాస్వామిక వ్యవస్థను తిరిగి నెలకొల్పుట తప్ప గత్యంతరములేదు. ఈ విషయములో భారత దేశమునకు భిన్నాభిప్రాయము లుండబోవు. నేపాల్ కమ్యూనిస్టు చైనాతో అతిమైత్రిచేసి భారత దేశమును బెదరించుటకు ప్రయత్నించుట హాస్యాస్పదమైన విషయము. భారత దేశము యిట్టి బెదరింపులకు లొంగదు. కమ్యూనిస్టు చైనా తీపిమాటల అంతర్యము, విపఫలితాలు కొద్దిరోజులలో నేపాల్ రాజుకే అనుభవము కాగలవు. నేపాల్ రాజు ప్రధాని శ్రీ నెహ్రూతో ఢిల్లీలో చర్చలు జరిపినపుడు వాస్తవిక దృష్టిని ప్రదర్శించి రెండు దేశాల స్నేహ సంబంధాలను సుదృఢము గావించుటకు కృషిచేయగలరని ఆశించుచున్నాము.

స్త్రీల గ్రామ సహాయక శిక్షణ శిబిరాలు

జోగిపేట, నేరేడిగుంట గ్రామాలలో

జోగిపేట, ఏప్రిల్ 11

మహిళల కొరకు గ్రామసహాయక శిక్షణశిబిరాలు జోగిపేటలోను నేరేడిగుంటలోను గత నెల 28వ తేదీనుంచి మూడురోజుల పాటు నిర్వహించబడ్డాయి.

జోగిపేట కస్తూరిబా మహిళామండలిలో జరిగిన శిబిరాన్ని సంగారెడ్డిలోని అసిస్టెంట్ మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి కమలాదేవి ప్రారంభించారు. షెల్టర్ హోం సూపరింటెండెంట్ శ్రీమతి లీలాదేవి, ఫలపరిశోధన కేంద్ర రిసెర్చి అసిస్టెంట్ కుమారి జహీదా, డా॥ నరోత్తమ్మ మహిళామండలి అధ్యక్ష కార్యదర్శినులు, జోగిపేట వి. డి. ఓ శ్రీ రామనరావు, పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. చంద్రయ్య ఆర్య, గ్రామముఖ్యసేవిక గ్రామసేవిక శిబిర నిర్వహణలోను శిక్షణ పొందవచ్చిన శిబిర విద్యార్థినులకు పాఠంబోధించుటలోను పాల్గొన్నారు.

నేరేడిగుంటలో నిర్వహించబడ్డ శిబిరాన్ని జోగిపేట పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ చంద్రయ్య ఆర్య ప్రారంభించారు. 7 గ్రామాలకు చెందిన 50 మంది రైతుమహిళలకు శిబిరంలో వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వబడినది.

ఏప్రిల్ 14 నుండి బొంబాయి హైకోర్టు శతాబ్ద్యుత్సవాలు

బొంబాయి, ఏప్రిల్ 11

బొంబాయి హైకోర్టు శతాబ్ద్యుత్సవాలను ఏప్రిల్ 14న భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా ప్రారంభిస్తారు.

100 సంవత్సరాల క్రితం 1861 చట్టంక్రింద యేర్పాటు చేయబడిన యీ హైకోర్టు శతాబ్ద్యుత్సవాలు మూడురోజులపాటు జరుగుతాయి.

లండన్ సమీపంలోని పుట్నేవద్ద యీమధ్యనే ఆక్స్‌ఫర్డ్‌లో నమూనాగా నిర్మించిన కేంబ్రిడ్జి బృందంవారు పాల్గొన్న యూనివర్సిటీ బోట్ రేస్ దృశ్యం.

ప్రపంచ వ్యవసాయ సంపద

సహస్రకోటి ప్రజకు ఆహారం లభ్యమౌతుందని అంచనా

కీల్, ఏప్రిల్ 11

అధికాహారోత్పత్తికి పారపుచెరువు ఉపయోగించాలని మొట్టమొదట జర్మను విజ్ఞానిఫాన్‌లిబెగ్ కనిపెట్టాడు. పారపుచెరువు ఖనిజపోషక పదార్థమైన భాస్వరము ఉత్పత్తి చేయడంలో సాంకేతికపరిశోధనలు చేశారు. ప్రపంచ మంతటా అట్టి కృత్రిమ ఎరువులు ఉపయోగిస్తే పంట దిగుబడి రెట్టింపుచేయవచ్చును.

ఇతర రంగాలలో కృషిచేసే వారికంటె ప్రకృతి శాస్త్రజ్ఞులు భవిష్యత్తునుగూర్చి చాల ఆశాజనకముగా ఉన్నారు. వైజ్ఞానిక ప్రగతినిగూర్చి చర్చించడానికి ఇటీవల కీల్ నగరంలో అనేక శాస్త్రశాఖలకు చెందిన నిపుణులు సమావేశమై ఈ విషయాన్ని వెలిబుచ్చారు. తత్వ. న్యాయశాస్త్రవేత్తలు మాత్రం సైన్సాన్ని తెలియచేశారు. జీవ. భౌతిక. రసాయనాది శాస్త్రములందు కృషిచేసేవారు వైజ్ఞానిక ప్రగతి మానవాళికి మేలు చేస్తుందని ప్రకటించారు. కీల్ విశ్వవిద్యాలయమునకుచెందిన వృక్షశాస్త్ర శాఖ డైరెక్టరు ప్రొఫెసర్ పోడిర్ "ఈ సమ్మేళనము మాకు లేకపోతే మా కృషి నిరర్థకము" అన్నాడు. వ్యవసాయ రసాయన శాస్త్రముయొక్క లక్ష్యము వ్యవసాయ కృషిని పెంపొందించి మానవాళికి మరింత మంచితిండి నందివ్వడమేగదా!

ఇరవైవేల సంవత్సరాల క్రితం పృథ్వియై అరకోటి ప్రజమాత్రమే ఉంది. పూర్వము మానవుడు అటవికుడుగ ఉన్నప్పుడు ఒక్కొక్క మనిషికి దాదాపు రెండువేల ఎకరాలలో పండే ఆహారమైన సరిపోయేది కాదు. ఈ లెఖ్ఖప్రకారం పశ్చిమ జర్మని నంతా పంటభూమిగా మార్చినా ముప్పైవేల మంది కంటె ఎక్కువమందికి రాదు వాస్తవానికి నేటి పశ్చిమజర్మనీలో పండే తిండిగింజలు అయిదుకోట్ల ముప్పైలక్షల జనాభాకు సరిపోతున్నవి. ఇక ఆహారదిగుమతులు లేనేలేవు క్షేత్ర వ్యవసాయము ప్రారంభము నుంచికూడ మానవాళికి ఏదో రూపమైన ఆహారలోపం ఉంటూనేవచ్చింది. నేటికిని కొన్ని బడుగుదేశాల్లో ఇట్టి దుస్థితి గోచరమవుతూనే ఉంటుంది. ఇటీవల జరిగిన కీల్ వైజ్ఞానిక సమావేశములో తేలిన నిష్కర్షల ప్రకారం పహస్రకోటి జనాభాకు తిండి నందించవచ్చు. అయితే దీనికి వ్యవసాయ సాంప్రదాయములో మార్పు వచ్చి నేలను సరిగా ఉపయోగించే ఉపాయాలు కనిపెట్టాలి.

పంటలు పండించడమువల్ల నేలలో సహజముగా ఉండే పోషక పదార్థాలు క్రమముగా తగ్గిపోతాయి. లోపించిన ఈ పోషకాల్ని మరల పునస్థాపించడం ప్రకృతికి సాధ్యముకాదు 1800 సంవత్సరమువరకు ప్రపంచ జనాభాకు వలసినంత ఆహారము ఉత్పత్తియగుతూనే ఉండేది. ఆరోజుల్లోనే ప్రసిద్ధ ఆంగ్ల ఆర్థికవేత్త రాబర్టు మాల్తస్ జనాభా పండేపంటకు ఏమీ సంబంధము లేకుండ పెరిగి పోతుందన్నారు. చరిత్రపరికిస్తే మానవాళి అనేక శాటకాలకు లోనైంది. అయితే 19 వ శతాబ్దిలో జస్టస్ ఫాన్ లెబిగ్ ప్రకృతి సిద్ధముగా జరుగుచున్న పోషక పదార్థాల స్థానపరలో రహస్యాన్ని బయలుపెట్టేడు. ఆహార ఉత్పత్తి అడవులోనికి వచ్చి పంట పండించిన తరువాత మరల వేలకు కృత్రిమముగా ఖనిజ పోషక పదార్థాల్ని చేకూర్చాలి. ప్రపంచ వ్యవసాయ శాస్త్రవేత్తలలో లిబెగ్ అగ్రగామి. ప్రపంచములో మొదటి ఫాస్ఫేటు, పొటాసియము ఫ్యాక్టరీ వెంటనే నిర్మితమైంది. దీని నుండి యూరపునకు సూరేకారముకొనిపోబడేది. ఈ సారపు చెరువుల వాడకము వల్ల 1800 నుండి ఆహారోత్పత్తిలో 60 % అభివృద్ధి జరిగినది.

నేటికి కూడ ప్రపంచములో చాల దేశాల్లో వేలయందలి పోషకాలు లోపించడము కద్దు. ప్రపంచములో వ్యవసాయ వినియోగములో ఉన్న భూమికి ఎకరానికి వాలుగు పౌన్లు సారపు చెరువులుకూడ సరిగా లభించడములేదు. పశ్చిమజర్మనీ భూములకు సగటున ఎకరానికి నూరు పౌనుల సారపుచెరువు లభిస్తున్నది. పంటనేలను మరింత మసాలత్తుచేసి ఒకవర్షతి ప్రకారము సారపుచెరువువేస్తే మొక్కలు ఏపుగా పెరిగి అధిక ఫలసాయాన్ని ఇస్తాయి. కృత్రిమపు ఎరువుల వాడకమువల్ల నేలకేవిధమైన నష్టం లేదని ప్రొఫెసర్ పోడిర్ వక్కాణించాడు. గాలిలో నత్రజనిసముద్రపునీటిలో కావల్సినంత పొటాసియం ఉంది. అయితే వీటిని సాధించడానికి అనేక సాంకేతిక సమస్యలు అడ్డు వచ్చాయి. కాని ప్రకృతి సిద్ధమైన భాస్వరము మాత్రం కొద్ది శతాబ్దాలువరకు మాత్రము సరిపోతుంది. వేసిన ఫాస్ఫేట్లు అంతా నీటిలో కరుగదు. అందుచే మొక్కకు లభ్యముకాదు. కొంత వ్యర్థమవుతుంది. అందుచేత భాస్వరము లభింపచేయడము వ్యవసాయ రసాయన శాస్త్రముయొక్క ముఖ్యలక్ష్యము. దీన్ని మహాసముద్రాన్నుండి పొందవచ్చు. లేకపోతే న్యూట్రానులను వదలి నిలిశాను పరమాణువులను మర్దించి భాస్వరా (ఫాస్ఫరస్)న్ని పొందవచ్చు. ఏది ఏమైనప్పటికి మానవాళిని పోషించే బాధ్యత విజ్ఞానము తీసుకొని నెరవేరుస్తుందని వైజ్ఞానికుల ఆశ.

(యు. పి. యస్.)

.....

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి పోటీ లేకుండా 5 గురి ఎన్నిక

రావల్పిండి, ఏప్రిల్ 11

పాకిస్తాన్ నవజీవనంపత్రుల శాఖ మంత్రి జుల్ ఎ. భూటో మరోనల్గురు పాకిస్తాన్ నూతన జాతీయ అసెంబ్లీకి పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు ప్రకటింపబడింది. పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి 156 మంది ఎన్నుకోబడవలసి ఉండగా నిన్న నామినేషన్ల ఉపసంహరణకు తుదిదినం కావడంతో ఉపసంహరణలిమ్మట 5 గురు పోటీ లేకుండా ఎన్నికైనట్లు తెలుపబడింది.

మొత్తం 600 మంది నామినేషన్లు వేయగా అందులో 27 మందిమాత్రమే ఉపసంహరించుకున్నారు.

షేక్స్‌పియర్ 400వ జయంతి

లండన్, ఏప్రిల్ 11

1964 లో సంవత్సరం పొడవునా స్ట్రాట్‌ఫర్డు-అపాన్-ఆవన్‌లో షేక్స్‌పియర్ 400వ జయంతి జరిపే సన్నాహాలు జరుపుతున్నారు. సంవత్సరం కిందట ఇందుకు ఒక సంఘం ఏర్పాటై నది కళాప్రదర్శనలూ, నాటకచేరీలూ, ఉపన్యాసాలవంటి కార్యక్రమాలు జరుగునవి. అధికారిక జన్మదినోత్సవం రోజు 1964 ఏప్రిల్ 23వ తేదీన జరుగుతుంది స్ట్రాట్‌ఫర్డులో షేక్స్‌పియర్ కేంద్రం భవనానికి ఈ జూన్ 28 వ తేదీన జలెగ్జాండ్రా రాకుమారి శంకుస్థాపన చేస్తారు. ఉత్సవాల నాటికి భవనం నిర్మాణం పూర్తిఅవుతుంది.

నేపాలీ విప్లవానికి సిక్కిం స్థావరంకాదు

మహారాజకుమార్ ప్రకటన

డార్జిలింగ్, ఏప్రిల్ 11

నేపాలీ తిరుగుబాటుదార్లు సిక్కిం లోనికి అక్కడినుంచి తమ కార్యకలాపాలను సాగించుకొంటున్నారన్న వార్తను సిక్కిం మహారాజ కుమార్ పల్డెన్ హోండప్ నంగ్యాల్ ఖండిస్తూ తన ప్రభుత్వం నేపాల్ విప్లవకారులు సిక్కింలో ప్రవేశించకుండా తగు జాగ్రత్తచర్యలను తీసుకొంటున్నదని విలేఖరులకు తెలియ చేశారు.

సిక్కిం ప్రభుత్వము తన ప్రాంతంలోకి యేతిరుగుబాటుదారూ ప్రవేశించి తన కార్యక్రమము సాగించుకోడానికి అనుమతి ఇవ్వటము జరగదని స్పష్టం చేశారు. తన దేశములో ఒకరిద్దరు నేపాలీ తిరుగుబాటుదార్లు దాగిఉంటే ఉండవచ్చునని ఆయతే నేపాల్ అంతరింగిక వ్యవహారాలలో తమప్రభుత్వం తలదూర్చే ఉద్దేశములోలేదని సిక్కిం మహారాజ కుమార్ చెప్పారు. నేపాల్ సరిహద్దుగా పేర్కొన బడుతున్న లైజ హోన్ జంగ్‌కు క్రిందగా ఉన్న డెంఛాములో ఒక చెక్‌పోస్టు యేర్పాటు చేయబడిందని అదివరకే అక్కడ ఒక పోలీసు పోస్టు ఉంచబడినదని అవాంఛనీయశక్తులు సిక్కింలో ప్రవేశించకుండా వాటి వ్యవహారాలను యీ కేంద్రాలు గమనిస్తుంటాయని ఆయన అన్నారు.

సిక్కింలో జనరల్ ఎన్నికలు వర్షాకాలానికిముందే జరుగగలవన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తము చేశారు. హిమాలయ రాజ్యాల అభివృద్ధిప్రణాళికను గురించి సిక్కిం మహారాజ కుమార్ మాట్లాడుతూ ఇంతవరకు ఈ ప్రణాళిక దృష్ట్యా వివిధ పథకాలు అమలు పరచబడుచున్నాయని ఈసంవత్సరపు బడ్జెటు పద్దులలో 20 లక్షల రూపాయలు పథకాల కొరకు కేటాయించబడ్డ మొత్తములో తగ్గించబడ్డాయని, యీ నిర్ణయము వచ్చే సంవత్సరము ఈ పథకాలను అమలు పరచనపుడమలవుతుందని వివిధ అభివృద్ధి పథకాలు ప్రాజెక్టులు తీరు తెన్నులను పరిశీలించుటకై తాను సాంకేతిక నిపుణులతో కలిసి పశ్చిమ జర్మనీ. బ్రిటన్ దేశాలను ఒక నెల రోజులపాటు సందర్శించి రావాలన్న ఉద్దేశంలో ఉన్నానని తిరుగుప్రయాణములో అమెరికా సంయుక్త రాష్ట్రములను కూడ చూడటము జరుగుతుందని ఆయన విలేఖరులకు చెల్లడించారు.

తిరిగి పశ్చిమ ఇరియన్ చర్చలు

అమెరికా ప్రయత్నాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 11

డచ్చి ప్రభుత్వం ఆధీనంలోఉన్న పశ్చిమ ఇరియన్ ప్రాంతం అధిపత్యాన్ని గురించిన చర్చలు తిరిగి నెదర్లాండ్స్, ఇండోనీషియాలమధ్య జరిపించాలని అమెరికా ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది

ఈ ప్రయత్నానికి ఇండోనీషియా సుముఖత చూపిందిగాని నెదర్లాండ్స్ మాత్రం దురభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నదికూడ

.....

గ్రామ పునరుద్ధరణ సంఘం

తిమ్మాజిపేట, ఏప్రిల్ 11

ఉగాది (సంవత్సరాది) పండుగ సందర్భముగా గ్రామ పునరుద్ధరణ సంఘ కార్యాలయపు ప్రారంభోత్సవం శ్రీ కాళరాములు (అధ్యక్షుడు) చే జరుపబడి, స్థానిక నివాసియైన శ్రీ కొన్యాల సింహాచార్య సిద్ధాంతిచే పంచాంగశ్రవణం పునరుద్ధరణ సంఘ పరముగా ఏర్పాటు చేసి జరిపించబడింది.

స్థానిక గ్రామ పంచాయతీవారు, రైతుసంఘమువారు, యువకమండలి కార్యకర్తలు, మజ్లిస్ సోదరులు, గ్రామ ప్రముఖులు, ప్రభుత్వోద్యోగులు, తదితరులు పాల్గొనిరి.

పునరుద్ధరణను గురించిన విషయములు తెలియచేయబడినవి.

ప్రజలకు సౌకర్య ప్రదమైన బస్సు సర్వీసు

రవాణా మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి వాగ్దానం

హైదరాబాదు, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సమర్థవంతమైన సౌకర్యప్రదమైన రోడ్డురవాణా సర్వీసును కల్పిస్తానని ఏ లోపాలున్నా తనదృష్టికి తెస్తే తొలగిస్తానని రాష్ట్రరవాణామంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి నేడు విలేఖరులతో అన్నారు.

ఇటీవల శాసనసభలో సభ్యులు ఆర్.టి.సి పై కావించిన విమర్శలన్నింటిని తాను కార్పొరేషన్‌కు పంపి వారి అభిప్రాయాలను కోరానని కూడా శ్రీ గురుమూర్తి చెప్పారు.

జిల్లాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రాంతంలోని రూట్లపై బస్సులు సరిగాలేవని మంత్రి అంగీకరించారు. ఇటీవల శ్రీ గురుమూర్తి విజయవాడ వెళ్ళినప్పుడు పలువురాయనను కలిసి వివిధరూట్లలో జరుపవలసిన అభివృద్ధిని గురించి తెలిపారు.

ప్రస్తుతం ఆర్.టి.సి. వర్క్‌షాపులు, డిపోలు, స్పేర్ పార్టుల సప్లయి మున్నగు వాటి విషయంలోఉన్న ప్రాంతీయవ్యవస్థావిధానాన్ని వికేంద్రీకరించాలని తాను యోచిస్తున్నట్లు శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు వర్క్‌షాపులున్నాయి. వాటి ఖర్చు 10 నేలు మాత్రమే, ఇప్పుడాఖర్చు సత్వర మరమ్మతుల నిమిత్తం 80 వేలకు పెంచండింది. ఈ వర్క్‌షాపులు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి వీటి నిర్వహణఖర్చును 1 9 లక్షలకు పెంచాలని తాను తన పోస్టున్నాన్నని కూడా శ్రీగురుమూర్తి తెలిపారు.

అంటనగరాల్లో బస్సుప్రయాణీకుల రద్దీని గురించి మంత్రి ప్రస్తావించి కొత్త బస్సులకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ నగరంలోను జిల్లాల్లోను నడుపడానికి ఏమైనా శక్తాల్ని ఇవ్వగలుగుతారేమో రవాణ మంత్రిత్వశాఖకు వ్రాద్దామనుకుంటుననీ కూడా ఆయన అన్నారు.

.....

బ్లాకుల ఖర్చుకు కలెక్టర్ సంతృప్తి

మహబూబునగర్ జిల్లా సమన్వయ సంఘ సమావేశంలో

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11

ఈనెల 8 న జరిగిన మహబూబ్ నగర్ జిల్లా సమన్వయ సంఘ సమావేశంలో కలెక్టర్ శ్రీ జి. దస్తగిరి ఖురేషీ ప్రసంగిస్తూ బ్లాకుల ఖర్చు పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని పేర్కొంటూ బ్లాకులకొరకు సొమ్ము వెచ్చించే సమయంలో అధికారులు సమష్టిగా సావధాన చిత్తులై దృష్టిని కేంద్రీకరించి వ్యవహరించాలని హితవు చెప్పారు వాస్తవికదృష్టితో బ్లాకుల స్థాయిలో ప్రణాళికలను రూపొందించి వాటిని అమలుకు తీసుకోవటం జరుగుతోందని ఆయన వివరించారు.

బ్లాకుగ్రామాల అభివృద్ధికై జరిగిన కృషికి సంబంధించిన లోపాలోపాలను ప్రస్తావించి ప్రణాళికబద్ధమైన కృషి బ్లాకులలో జరగడానికి అధికారులు చూపిన శ్రద్ధానక్తులను ప్రస్తుతించి ఆయా శాఖాధికారులను అభినందించారాయన. జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కొండారెడ్డి జిల్లాలో సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డిపరిషత్తు అధ్యక్ష బాధ్యతల స్వీకరణ

శ్రీ కె. కె. రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగా వ్యవహరించడానికి యిచ్చిన కాలనరిమితి పూర్తిఅయిన తర్వాత శ్రీ కె. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. గతనెల 31 న తిరిగి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు.

.....

పరిబాగాపండించడానికి పరిశోధనలు

కలకత్తా, ఏప్రిల్ 11

పశ్చిమ బెంగాల్‌లో పరిబాగా పండించడానికి ఎంత వర్షం అవసరం? అరాష్ట్రంలో ఏయే ప్రాంతాలలో చాలినంత వర్షం కురుస్తున్నదనే అంశములను గురించి శ్రీ పి ఎన్. హోర్ లండన్‌లో పరిశోధనలు చేస్తున్నారు జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో భూగోళశాస్త్ర అధ్యాపకుడు శ్రీ హోర్. కామన్వెల్తు విద్యాధనము పార్జన ఉపకార వేతనం సౌకర్యంతో 1960 సెప్టెంబరులో లండన్‌కు వెళ్ళారు. పశ్చిమ బెంగాల్‌లో పరిసాగుకు ఇప్పుడున్న నీటివనర్లు పరిపోయేదీ లేనిదీ వారి పరిశోధనవల్ల తెలుతుంది. సరిపోకపోతే చేయదగు ఏర్పాట్లను సూచిస్తారు.

భారత దేశంలో పంటశాలవలను ఇప్పటికంటే ప్రయోజనకరంగా నిర్మించే పద్ధతులను గురించి శ్రీ అమృతకుమార్ లండన్‌లో పరిశోధనలు చేస్తున్నారు. జిల్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అధ్యాపకుడు శ్రీ కుమార్. కామన్వెల్తు విద్యాసముపార్జన ఉపకారవేతనంతో లండన్‌కు వెళ్ళారు.

కంపెనీ శాసన సలహా సంఘం పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రెండవ కంపెనీ శాసన సలహా సంఘం అధ్యక్షుని, సభ్యుల మూడేళ్ళ పదవీ కాలపరిమితి పూర్తి కావడంతో కేంద్ర ప్రభుత్వం ఆ సంఘాన్ని పునర్నిర్మించింది.

రాజస్థాన్ హైకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ కె. కె. శర్మ యీ సంఘాధ్యక్షులుగా పునర్నియమితులయ్యారు. ఈ సంఘంలో యితర సభ్యులు వీరు: ప్రొఫెసర్ వి. ఎల్. డిసౌజా, మైసూరు విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షులు, శ్రీ సి. డి. దేశీ, భారత ఛార్టర్డు ఎకౌంటెంట్ల సంస్థ మాజీ అధ్యక్షులు, శ్రీ హెచ్. ఎల్. ఖన్నా, అప్పర్ ఇండియా వాణిజ్య మండలి మాజీఅధ్యక్షులు, కామ్సాయి, శ్రీ శాశీముఖర్జీ నిర్వాహక అధ్యక్షులు, భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు పశ్చిమ బెంగాలుశాఖ.

ఈ సంఘాధ్యక్షుని పదవీకాలం 1963 మార్చితో ఆఖరవుతుంది. సభ్యుల పదవీకాలం 1965 మార్చి వెలాఖరు వరకూ వుంటుంది. ఈ సంఘాధ్యక్షులూ, సభ్యులూ స్వల్ప శాశ్వత ప్రాతిపదికపై పనిచేస్తారు.

ధాన్యంబండ్లకు లారీ ఢీ

మూడు ఎద్దులమృతి, ఒకరికి గాయాలు

(మా. వి)

ఆలేరుగిరి, ఏప్రిల్ 11

సింగారం గ్రామంనుండి ధాన్యము నింపుకొని బండ్లలో భువనగిరి మార్కెటుకు తీసుకొని వస్తుండగా 9 వ తేదీవాడు రాయగిరి సమీపమున ఒకలారీ ఢీకొన్న ప్రమాదంలో మూడు ఎ

నేడే చూడండి!

తా: జమున, రమణమూర్తి, యస్. వి. రంగారావు, వాగయ్య, రమణారెడ్డి, కన్నాంబ, రాజశ్రీ.

దీపక్ మహల్
హైదరాబాద్
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥
శ్రీనివాస్ - వరంగల్
—సవయుగ.

8 వ సంయుక్త వారం
శక్తి ఫిల్మ్స్
చైనా టౌన్
తా॥ జమ్మికపూర్, కపిల, హాకేర్, మదన్‌పురి.
ప్రభాత్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-30, 9-30.
అలంకార్ - సికింద్రాబాద్
2 ఆటలు: 6-30, 9-30.
—విజయ విడుదల

4 వ సంయుక్త వారం
అమృత్‌కళా ప్రొడక్షన్స్
ఇద్దరు కొడుకులు
(తెలుగు)
తా: రామచంద్రన్, బి. సరోజాదేవి: కన్నాంబ, తెలి. నిరంజన్.
దర్శకత్వం. ఎమ్. ఎ. తిరుముగ్
సంగీతం: మల్లేశ్వర్ రావు
సాగర్
హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-30. 6-00, 9-30.
చిత్రా
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
మరియు రాజరాజేశ్వరి— వరంగల్
—ఈస్టుఇండియా విడుదల.

మహత్తరమైన 3 వ వారం
వాసు ఫిల్మ్స్ (మద్రాసు) వారి
"ఝూల"
తా॥ * వైజయంతిమాల * సునిల్‌దత్ * ప్రాణ్
దర్శకత్వం: కె. శంకర్
సంగీతం: సలీల్ చౌదరి
నౌరంగ్
(ఎయిర్ కండిషన్డు) ఫోన్ : 4776.
ఆటలు : 12-15, 3-30, 9-30.
ఉ॥ 10-0 నుండి 12-0 మధ్యన అడ్వాన్సు బుకింగ్.
3వ వారం! మోహన్ - చారంగాబాద్
—ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్.

2 వ వారం
రిలెన్ డ్యూటీ
డైరెక్షన్స్: అపిఖ్
తా: రాజ్‌కపూర్, పద్మిని, నంద, అతి
సంగీతం: శంకర్ జైకిషన్.
బసంత్- హైదరాబాద్
ప్యారడైజ్- సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2-45, 6-00, 9-30.
ఉన్నత తరగతులకు ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.
తీరందాజ్- గుల్బర్గా
—అన్నపూర్ణా విడుదల.

నేటి వార్తా

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం ఏప్రిల్ 13

ఉ॥ 6-30 సుప్రభాత్, శ్రీరామ స్తోత్రము 6-35 భక్తిసంగీతం: రామాయణ కథాకీర్తనలు, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీ మార్గము 7-30 వేదారణ్యం వేదమూర్తి: నాదస్వరం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ భైరవి, 8-45 ప్రసార సమాప్తి.

11.30 రామనవమి ప్రత్యేక కార్యక్రమము "శ్రీరామ కల్యాణం" (భద్రాచలంలో రికార్డు చేయబడినది) సమర్పణ: రామమూర్తి "రేణు" 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 భద్రాచల్ కా సీతాకల్యాణం రూపకం (హిందీ) రచన: రామమూర్తి "రేణు", 1-30 బాపూరావు జోషి: ఖయాల్ టేచార్, 10-30 హైదరాబాద్ బి వలె, 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 శ్రీరామస్తవం: శ్రీరామ నిధి కృతులు: నిలయవిద్వాంసులు, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వేదారణ్యం వేదమూర్తి; నాదస్వరం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము: గాంధీసుభాషితాలు చేయంగల విన్నపాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 ధ్వని నీహారిక: వాద్యచిత్రాలు నిలయవిద్వాంసులు, 9 30 హైదరాబాద్ ఎ వలె, 9-45 తిరుపతిలో అన్నమాచార్య ఉత్సవములలో జరిగిన సంగీత కచేరీల నుండి కొన్ని ఘట్టాలు, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

జలియవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని 6.55 ప్రసార విశేషాలు, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీమార్గము గాంధీజీ జీవితగాథలు, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పత్రికా సమాప్తి. 9-15 క్రికెట్ టెస్టు వ్యాఖ్యానం, 9-30 పత్రికా సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం కూచిపూడి రామనాటకము నుండి పాటలు కబుర్లు: రామదాసు కీర్తనలు 1-00 చల్లాకృష్ణమూర్తిశాస్త్రి. 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 3-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము నీలాటి రేవు పుత్రికామేష్టి జానపద గేయాలతో కూర్చిన రూపకము రంగుల రాట్నం పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకార్యక్రమం గాంధీ సుభాషితాలు చేయంగల విన్నపాలు, 7-30 సంగీత కచేరీ, 9-00 ఆం-వా, 9-15 భద్రాచలరామదాసు కీర్తనలు: నిలయవిద్వాంసులు 9-30 బొబ్బిలి బెబ్బులి నాటిక రచన: కె. వి. కృష్ణారావు, 9-45 తిరుపతిలో అన్నమాచార్య ఉత్సవములో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నేడు
సా॥ 2-30 కు
ప్రత్యేక మ్యాట్నీ
సతీ అనసూయ
తా: ఎన్. టి. రామారావు, అంజలి, జమున, రేలంగి.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్

దుబ్బాకలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

దుబ్బాక, ఏప్రిల్ 11

ప్రపంచ ఆరోగ్య దినోత్సవసందర్భములో యీనెల 7వ తేదీ ఉదయము దుబ్బాక గ్రామములో భారీ యెత్తున ప్రభాతఫేరీ, ఊరేగింపు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత హరిజనవాడలో ఉచిత ఆరోగ్య పోటీ ప్రదర్శనము జరిగింది సాయంత్రం జరిగిన బహిరంగసభకు బి. డి. ఓ శ్రీజమీలుద్దీన్ అహ్మద్ అధ్యక్షత వహించారు. సభలో అధికారులు అనధికారులు అంధత్వ నిరోధానికి తీసుకోవలసిన చర్యలను గురించి ప్రసంగించారు. ఆరోగ్యశాఖ ఇనస్పెక్టర్ శ్రీ కె. వి. స్వామి సైఅంశాన్ని గూర్చి విపులముగా ఉపన్యసించారు. ఆరోగ్య పోటీలో గెలుపొందిన పసిబిడ్డలకు బహుమతులందచేయబడినవి ఆరోగ్యశాఖ ఇనస్పెక్టరు వందన సమర్పణ చేశారు.

7-15 గాంధీకథ (హిందీ). 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే). 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 వాటిక, 9-45 సుగంధ సంగీత్, 10-00 అంధోనీ మాత్యూస్: వయొలిన్, 10-10 బాపూరావు జోషి: ఖయాల్ టేచార్, 10-30 హైదరాబాద్ బి వలె, 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 శ్రీరామస్తవం: శ్రీరామ నిధి కృతులు: నిలయవిద్వాంసులు, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వేదారణ్యం వేదమూర్తి; నాదస్వరం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము: గాంధీసుభాషితాలు చేయంగల విన్నపాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 ధ్వని నీహారిక: వాద్యచిత్రాలు నిలయవిద్వాంసులు, 9 30 హైదరాబాద్ ఎ వలె, 9-45 తిరుపతిలో అన్నమాచార్య ఉత్సవములలో జరిగిన సంగీత కచేరీల నుండి కొన్ని ఘట్టాలు, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

జలియవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని 6.55 ప్రసార విశేషాలు, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీమార్గము గాంధీజీ జీవితగాథలు, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పత్రికా సమాప్తి. 9-15 క్రికెట్ టెస్టు వ్యాఖ్యానం, 9-30 పత్రికా సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం కూచిపూడి రామనాటకము నుండి పాటలు కబుర్లు: రామదాసు కీర్తనలు 1-00 చల్లాకృష్ణమూర్తిశాస్త్రి. 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 3-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము నీలాటి రేవు పుత్రికామేష్టి జానపద గేయాలతో కూర్చిన రూపకము రంగుల రాట్నం పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకార్యక్రమం గాంధీ సుభాషితాలు చేయంగల విన్నపాలు, 7-30 సంగీత కచేరీ, 9-00 ఆం-వా, 9-15 భద్రాచలరామదాసు కీర్తనలు: నిలయవిద్వాంసులు 9-30 బొబ్బిలి బెబ్బులి నాటిక రచన: కె. వి. కృష్ణారావు, 9-45 తిరుపతిలో అన్నమాచార్య ఉత్సవములో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పింపిలో మార్చి 29 న ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపిన స్ట్రెప్టో మైసిన్ ప్లాంటు దృశ్యం. చిత్రంలో ప్రధాని నెహ్రూ నిర్మాణశాఖ ఇంజనీర్ జోజ్ (ప్రక్కనున్న వారు) స్ట్రెప్టో మైసిన్‌ను కనుగొన్న డా॥ సెల్మన్ ఎ. వాక్స్‌మన్ (మైక్రోస్కోప్ నుండి చూస్తున్నవారు) మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవ్వన్ (నెహ్రూ ప్రక్కనే) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ జి. ఎస్. కస్నేకర్ (నెహ్రూ ఎడమన) ఉన్నారు.

రైల్వే సప్తాహం:

డీసెల్ ఇంజన్‌లు

శ్రీ జి. పి. సహాని,

(జనరల్ మేనేజర్, డీసెల్ రైలు ఇంజన్ల కర్మాగారం, వారణాసి)

సుమారుగా ప్రథమప్రణాళికాంతం వరకు భారత రైల్వేల రవాణాఅవసరాలు దాదాపు పూర్తిగా ఆవిరి రైలు ఇంజన్‌ల మూలముగా తీరుతూ వచ్చాయి. ఏదో ఒకటి రెండుప్రత్యేక ప్రాంతాలలోతప్ప దేశంలో అంతటా ప్యాసింజరుబండ్లకూ, గూడ్సుబండ్లకూ ఈఆవిరిఇంజన్‌లే ఉపకరిస్తూవచ్చాయి. బొంబాయి, మద్రాసులోపరిసరప్రాంతాల నుంచి వచ్చి పోయే ప్రయాణికుల సంఖ్య, రవాణా వాటికి పెరుగుతూ వచ్చింది ఈ రవాణా అవసరాలను తీర్చడానికి ఇక్కడ ఎలక్ట్రిక్ రైలు ఇంజన్‌లు ప్రవేశపెట్టారు.

ఇంతకు ముందు డీసెల్ రైలు ఇంజన్‌లు రద్దీ ఎక్కువగా ఉండే పెద్దపెద్ద రైల్వే యార్డులలో షెంటింగ్ ఇంజన్లుగా మాత్రమే ఉపయోగించారు. పశ్చిమ రైల్వే విభాగానికి చెందిన కాండ్లా-దీసా మీటర్ గేజ్ మార్గంలో మాత్రమే డీసెల్ ఇంజన్‌లువాడకంలో ఉన్నాయి. ఇక్కడఆవిరిఇంజన్‌లకుఉపయోగించేమంచినీరులభ్యంకాకపోవడం చేత డీసెల్ ఇంజన్‌లునడిపారు. భారత రైల్వేలలో 1956 మార్చి 31 వ తేదీ నాటికి బ్రాడ్‌గేజ్‌లో 47, మీటర్ గేజ్‌లో 20 మొత్తం 67 డీసెల్ ఇంజన్లు మాత్రమే ఉన్నాయి. బ్రాడ్ గేజ్ మీటర్ గేజ్‌లలో మొత్తం 9026 ఆవిరి రైలు ఇంజన్లు ఉన్నాయి. వీటి సంఖ్యతోపోలిస్తే డీసెల్ ఇంజన్లసంఖ్య ఎంత స్వల్పమో ఊహించవచ్చు.

దాదాపు ఒక శతాబ్దం పాటు ప్రపంచం అంతటా రైల్వేలలో ఆవిరి రైలింజను జయభేరి మ్రోగించింది. అతి శీఘ్రంగా పారిశ్రామికీకరణ అధికం కావడంచేత అనేకదేశాలలో ఆవిరి ఇంజన్ల గరిష్ఠ శక్తి మించి రవాణా అవసరాలు అతి వేగంగా పెరిగాయి. అమెరికాలో చమురు పరిశ్రమ శీఘ్రముగా పెరగడంచేత రైల్వేలలో ఆవిరి ఇంజన్లస్థానే విస్తారంగా డీసెల్ ఇంజన్లు ప్రవేశపెట్టారు. ఇప్పుడు అక్కడ దాదాపు 80000 పైచిలుకు యూనిట్లు పని చేస్తున్నాయి. ఆవిరి రైలుఇంజను పుట్టి పెరిగిన ఇంగ్లండులోనే ఆవిరి రైలింజన్ల ఉత్పత్తి మానేసి ప్రస్తుతము డీసెల్, ఎలక్ట్రిక్ రైలుఇంజన్లుతయారు చేస్తున్నారు.

డీసెల్, ఎలక్ట్రిక్ రైలింజన్లకంటె ఆవిరి రైలు ఇంజను వేగం తక్కువ. డీసెల్ ఇంజను కాపశక్తి 28 శాతం అయితే ఆవిరి ఇంజను కాపశక్తి 5 శాతం మాత్రమే. అంతేకాక ఆవిరి ఇంజను ప్రయాణిస్తున్న రైలు స్టేషన్‌లో ఆగిఉన్నా దానికి బొగ్గు వేస్తూనే ఉండాలి. ఇందువల్ల రైల్వేలలో ఎంతో బొగ్గు అవసరం అవుతోంది. దేశంలో ఏటా ఉత్పత్తిఅయ్యేమొత్తం 54 మిలియన్ల టన్నుల బొగ్గులో దాదాపు మూడింట ఒక వంతు బొగ్గు రైలు ఇంజన్లు నడుపడానికి భారత రైల్వేలు వాడుకున్నాయి.

అంతేకాక ఆవిరి రైలింజను విషయంలో బొగ్గు, నీరు వెరభరా, ఇంజను శుభ్రపరచడంవంటి పనులుచేస్తూ ఎంతో శ్రద్ధ వహించాలి. దీని మూలముగా ఎంతో శ్రమయావన అవుతుంది. అంతేకాక బరువులాగే విషయములో కూడా ఆవిరి ఇంజను శక్తి డీసెల్ ఇంజను శక్తికంటె తక్కువ.

రవాణా పెరుగుదల

పంచవర్ష ప్రణాళిక క్రింద పారిశ్రామికీకరణ అధికమవుతున్న సమయంలో రైలు రవాణా ప్రముఖపాత్ర వహిస్తున్నది. ఇంతకు ముందే న్నడూ కనీ వినీ ఎరుగనంత అధికంగా రవాణా పెరుగుతున్నది. మొదటి పంచవర్ష ప్రణాళిక అంతంనాటికి 114 మిలియన్ల టన్నుల సరుకులు రవాణా అయితే రెండవ ప్రణాళికాంతంనాటికి 154 మిలియన్ల టన్నుల సరుకులు రవాణా అయ్యాయి. తృతీయప్రణాళిక అంతంనాటికి దాదాపు 245 మిలియన్ల టన్నులవరకు ఈ రవాణా పెరుగుతుందని అంచనా. ఇందుమూలముగా ఒక్కపదేండ్లలో రవాణా 115 శాతం పెరిగిందని తెలుస్తున్నది.

దాదాపు తొమ్మిదివేల రూట్ మైళ్ళ బ్రాడ్‌గేజ్ మార్గములోనూ, 5000 రూట్ మైళ్ళమీటర్ గేజ్ మార్గంలోనూ ఆవిరి ఇంజన్ల గరిష్ఠశక్తిప్రమాణానికి మించి రవాణా పెరిగింది. ఈ మార్గాలలో మరోరకంఎలక్ట్రిక్ డీసెల్ రైలు ఇంజన్‌లు తప్పని సరిగా ప్రవేశపెట్టవలసి ఉన్నది.

ఎలక్ట్రిక్ రైలు ఇంజన్‌లు

ప్రస్తుతం మనకు వనరులు పరిమితంగా ఉన్నాయి. అందువల్ల ఏడాదికి 250 రూట్ మైళ్లమార్గంలో మాత్రమే ఎలక్ట్రిక్ రైలింజన్‌లు ప్రవేశపెట్టడానికి వీలవుతుంది అంటే తృతీయ పంచవర్షప్రణాళిక కాలంలో సుమారు 1250 రూట్ మైళ్ళ మార్గంలో ఎలక్ట్రిక్ రైలింజన్లు ప్రవేశపెట్టడానికి వీలుంటుంది. కాని 14000 రూట్ మయిళ్ళ మార్గంలో రవాణా రద్దీ ఆవిరి ఇంజన్ల గరిష్ఠశక్తి ప్రమాణాన్ని మించిఉన్నది. కనుక ఈ మార్గంలో ముందు క్రొత్త డీసెల్ ఇంజను రంగంలో ప్రవేశించడమే తడవుగా వనరులకు ఉపయోగిస్తుంది. ఎలక్ట్రిక్ రైలింజనువిషయంలో రైలు మార్గములో అనేక నిర్మాణపు పనులు పూర్తిచేస్తేనేగాని అది వినియోగంలోకి రాదు ఈపనులన్నీ పూర్తి కావడానికి కొన్నిసంవత్సరాలు పడుతుంది. అంతకంటె ముఖ్యమైన మరో విషయమేమంటే-డీసెల్ ఇంజన్లను రిజర్వులో ఉంచుకొని ఎక్కడ అవసరంవస్తే అక్కడికల్లా పంపవచ్చు. పైగా ఎలక్ట్రికు రైలింజన్లకంటె ముందుగా అవసరం ఏర్పడిన రైల్వేవిభాగానికి వీటిని సులువుగా తరలించవచ్చు.

ఉక్కు, బొగ్గు లభించే ప్రాంతాల రవాణా అవసరాలు తీర్చడానికి తూర్పు, ఆగ్నేయ రైల్వేలలో వాడకము నిమిత్తము రెండవ ప్రణాళికాకాలంలో 100 బ్రాడ్‌గేజ్ డీసెల్ రైలింజన్లు అమెరికానుంచి తెప్పించుకోడానికి ఏర్పాట్లుజరిగాయి మూడవ ప్రణాళికాకాలంలో భారత రైల్వేలకు 54కోట్లకు పై చిలుకుగా విలువ చేసే 520 డీసెల్ రైలు ఇంజన్లు అవసరం అవుతాయి. వీటిలో 285ఇంజన్ల కొనుగోలుకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి అయ్యాయి గతంలో డీసెల్ చమురు చాలినంతగా లభ్యం కాకపోవడంచేత ఈచమురు విదేశీ ద్రవ్యం ఖర్చుపెట్టి తెప్పించుకోవలసి రావడంచేత డీసెల్ రైలింజన్లు దేశంలో ఉత్పత్తి కాకపోవడంచేతా భారత రైల్వేలలో డీసెల్ రైలు ఇంజన్లు అంతగా ప్రవేశపెట్టలేదు. ఇప్పుడు డీసెల్ ఇంజన్లతో పాటు డీసెల్ రైలు ఇంజన్లు పల్లికురంగములో ఉత్పత్తిచేయడానికి నిర్ణయించబడింది. తదనుగుణంగా వారణాసిలో ఒక ఉత్పత్తి యూనిట్టు వెలకొల్పబడుతున్నది. ఇందుకు సంబంధించిన ప్రారంభ అభివృద్ధి కృషి రైలుఇంజన్ల విడిభాగాల ఫ్యాక్టరీలో కొనసాగుతోంది మరోరకపంక డీసెల్ చమురువనరులఅభివృద్ధి కృషి కూడా శీఘ్రంగా సాగుతోంది అనతికాలంలో మనకు చమురు అవసరాలు కూడా తీరగలవని ఆశించబడుతోంది. భారతదేశ వాతావరణ, భౌగోళిక పరిస్థితులకు మిక్కిలి అనువైన డీసెల్ రైలు ఇంజన్లనమోనాలు రూపొందించడానికిభారత రైల్వేలు తమ పరిశోధన, నమోనాలు, ప్రమాణాల సంస్థలో ఒక ప్రత్యేక విభాగం కూడా స్థాపించారు. ఈ సంస్థ డీసెల్ ఇంజన్లకు సంబంధించిన జగత్ప్రసిద్ధి గాంచిన శ్రీ ఎమ్. ఎమ్. సూరి అధ్యక్షత్రింద నిర్వహించబడుతున్నది

వారణాసి ఫ్యాక్టరీ

అమెరికాకు చెందిన ఒకసంస్థ సాంకేతిక సహకారంతో ఈ ఫ్యాక్టరీ వారణాసిలో వెలకొల్పబడుతోంది. ఏటా 150 యూనిట్లు ఉత్పత్తి చేయగల ప్రారంభ ఉత్పత్తిశక్తితో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పడానికై సాంకేతిక ఒప్పందానికి తుదిరూపం ఇవ్వడం జరిగింది. అటుతర్వాత ఉత్పత్తిశక్తిని పెంచి ఏటా 250 యూనిట్లు ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించారు మొదట్లో విదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న డీసెల్ ఇంజన్ల విడిభాగాలు అమర్చి డీసెల్ ఇంజన్లు తయారు చేస్తారు. తర్వాత క్రమంగా దేశంలోనే ఆయా విడిభాగాలను తయారు చేస్తారు. ఈ విడిభాగాలు ప్రయివేటు, పబ్లిక్ రంగాలు రెండింటిలోకూడా ఉత్పత్తి అవుతాయి. డీసెల్ ఇంజన్లు, డీసెల్ రైలింజన్ విడిభాగాలు వారణాసి ఫ్యాక్టరీలో తయారుచేస్తారు. భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో ఈ రైలింజన్లకు అనసరమయ్యే విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రాలు వగైరా తయారుచేస్తారు.

బిహార్ ఎన్.జి.ఓల ఆందోళన

ముఖ్యమంత్రి ప్రకటించిన తాత్కాలిక సహాయం నిరాకరణ

పాట్నా, ఏప్రిల్ 11

నిన్న బిహార్ శాసనసభలో ముఖ్యమంత్రి పండిత వినోదానంద ఝా రాష్ట్రనిబ్బందికై ప్రకటించినతాత్కాలిక వేతన సహాయాన్ని నిరాకరిస్తూ ఊరేగింపుగా నిన్న సాయంత్రం పాట్నా సచివాలయం నుండి వేలాది బిహార్ ఎన్. జి. ఓలు ముఖ్యమంత్రి ఇంటివద్దకు చేరి ప్రదర్శనలు జరిపారు.

నిన్న బిహార్ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఝా వెలకు రు 250 లోపు జీతం తెచ్చుకుంటున్న వారందరికి రు 5, స్థానిక సంస్థల నిబ్బందికి రు. 2 50 లు, గ్రామ ప్రాంతాల్లోని పోలీసు బలగానికి రు. 1 లు తాత్కాలిక సహాయాన్ని ప్రకటించి ఉన్నారు.

ఇంకా బిహార్ ప్రభుత్వ వేతన పరిశీలక సంఘం తన సిఫార్సుల్ని అందజేయలేదు.

ప్రదర్శకులు తాత్కాలికసహాయం వెలకు రు. 25 వరకూ ఉండాలని కోరారు. బిహార్ రాష్ట్ర ఎన్ జి ఓల ఫెడరేషన్ పరిగణింపబడాలనీ వేతన పరిశీలక సంఘం నివేదిక ఆలస్యం కారాదనీ కూడా యీ ప్రదర్శకులు కోరారు.

ముఖ్యమంత్రి యిట్లా లేనందున ప్రదర్శకులు ఒక అధికారికి మెమోరాండం అందజేసి వెళ్ళిపోయారు.

గంగలో పడవ మునిగి 15 గురి మృతి

భాగల్పూర్, ఏప్రిల్ 11

భాగల్పూర్ జిల్లా ఘోఘా అను గ్రామంవద్ద మొన్న రాత్రి గంగానదిలో ఒకపడవ మునిగిపోయిన ప్రమాదంలో 15 మంది చనిపోయి ఉంటారని అనుమానించ బడుతున్నది. మొత్తం ఆ పడవలో 45 గురు ప్రయాణీకులు ఉన్నారు.

వెండి బంగారము ధరలు
సమస్త రకాల బంగారు నగలకు ఆకర్షణీయమైన ఫోన్ నెం. 5360
హైదరాబాదు, మార్చి 11

బంగారం 10 గ్రాం	122-50
ఆర్నోల్ ఫిన్ ,,	123-75
సవరను	96-00
వెండి (1కిలోగ్రాం)	274 00
వెండి రిజర్వు	2-55

వివాహములకు-కొత్త స్టాక్
NB
బనారస్ బెంగళూరు కంచి గద్వాల్
చీరలు
బ్లౌజ్ బట్టలు
సూటింగ్, షర్టింగ్, మరియు మిల్లు బట్టలు
నీలకంఠం బాలకిష్టయ్య
చేనేత బట్టల దుకాణం
కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్.ఆంధ్ర.
A.A

గౌరీ కాఫీ విళ్ళలు
మీకు తెలుసా!
మీరు రుచికరము, చిక్కదనముగల కాఫీ తయారు చేయదలచే యెడల అతిశోక మంచి ఫలితమునిచ్చు మాగౌరీ కాఫీ విళ్ళల వాడండి. ప్రతి ప్యాకెట్ 18 విళ్ళలు కలిగి తక్కువ ధరకు లభించును. అన్ని కిరాణా దుకాణముల్లో విళ్ల ఒకటికి 0-05 న. పైసలొప్పున దొరకును.
ప్రతినిధులు లేని పట్టణములు, ప్రదేశములలో హోల్ సేల్ డీలర్లు, ఏజంట్లు కావలెను. వివరములకు సంప్రదించండి:-
నూర్జహాన్ టీ సప్లయింగ్ కంపెనీ డిపో
4004 మారుతీ వీధి, సికింద్రాబాద్
ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

దివాన్‌దేవిడీవద్ద 15-4-62 ఆదివారం ఉదయం 10-0 గం॥
గొప్ప వేలం
రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుప కమ్ములు, గర్డర్లు, కరుగేటెడ్ జింక్ షీట్లు ప్రఖ్యాతి గాంచిన ఫక్రూల్ ముల్క్ దేవిడి నీలంమహల్ యొక్క విప్పతీయబడిన నిర్మాణపు సామాగ్రి ఫర్నీచర్, బ్రాకెట్, డ్యూరీలు, పైకిళ్ళు, పంకాలు, ఫర్నీచర్ ఇతర ఉపయోగకరమైన వస్తువులు.
14-4-62 శనివారం తనిఖీ
జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

PARLE BOTTLING CO. PVT LTD. 6-3-629, KHAIRTABAD-
HYDRABAD-4. TEL: No: 34883.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంట్సు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఏప్రిల్ 11

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]